RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్: చెరుకు ఉపేందర్ | ఆదివారం 6 అక్టోబర్ 2024

సంపుటి: 2 | సంచిక: 146 | పేజీలు: 4 | వెల: రూ.5/-

## సచివాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



2లో..



## మూసీ నిర్వాసితుల కోసం ప్రభుత్వం

# కీలక నిర్ణయం

### నిర్వాసితుల జీవనోపాధి కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు

### సెర్ఫ్ సీఈవో ఛైర్మన్‌గా 14మంది సభ్యులతో కమిటీ

**హైదరాబాద్, అక్టోబర్ 5 (ప్రభాత సూర్యుడు):** మూసీ నిర్వాసితుల విషయంలో తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. నిర్వాసితుల జీవనోపాధి కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సెర్ఫ్ సీఈవో ఛైర్మన్‌గా 14మంది సభ్యులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణపై రేవంత్ రెడ్డి సర్కార్ దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా నిర్వాసితులు అవుతున్న వారికి ఇప్పటికే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం.. తాజాగా వారి విషయంలో ఈ కీలక నిర్ణయం తీసుకుంది. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను తరలించేందుకు కాంగ్రెస్ సర్కార్ ఇప్పటికే ఏర్పాట్లు ముమ్మరం చేస్తోంది. అయితే వారి నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో వారిని బుజ్జగించే ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు సహా వారి జీవనోపాధి కోసం కమిటీని నియమించింది. ఈ ప్రత్యేక కమిటీ మూసీ బాధితులకు ఏ విధంగా ఉపాధి కల్పించవచ్చన్న అంశంపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. మరోవైపు శనివారం కాకా జయంతి సందర్భంగా మూసీ నిర్వాసితులను ఆదుకునే అంశంపై ఆయన కీలక ప్రకటన చేశారు. వారికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వారందరినీ ఆదుకుంటుందన్నారు. ఎవరినీ అనాథలను చేయబోమన్నారు. ప్రత్యామ్నాయం చూపిస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఎవరైనా వచ్చి రెచ్చగొడితే వారి మాటలను నమ్మొద్దని, వారి ఫామ్ హౌజ్‌లను కాపాడుకోవడానికే డ్రామాలాడుతున్నారని సీఎం చెప్పారు. నిర్వాసితులు అధైర్యపడొద్దని, ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. మూసీ దగ్గర ఉన్న వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరంలో ఒక్క కుటుంబమే రూ.లక్ష కోట్లు మింగిందంటూ కేసీఆర్ కుటుంబం టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు చేశారు. మూసీ బాధితులు అందరినీ ఆదుకోవడానికి పట్టుమని రూ.10వేల కోట్లు కూడా కావన్నారు. పేదల కోసం పదివేల కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం వెనకాడబోదని సీఎం అన్నారు.

## పేదల కోసం

# చర్చించడానికి సిద్ధం

### మూసీ బాధితులకు పూర్తి అండ

### వారిని అన్ని విధాలుగా ఆదుకుంటాం

### రాజకీయ పబ్బం గడుపుకునే వారిని నమ్మొద్దు

### రెండు లక్షలపైన ఉన్న రుణాలు చెల్లిస్తే.. 2 లక్షలు చెల్లిస్తాం

### కాకా జయంతి సభలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 5 (ప్రభాత సూర్యుడు):** మూసి నిర్వాసితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని, వారికి అన్ని విధాలుగా అండగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వారందరినీ ఆదుకుంటుందన్నారు. ఎవరినీ అనాథలను చేయ బోమన్నారు. ప్రత్యామ్నాయం చూపిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాదు.. ఎవరైనా వచ్చి రెచ్చగొడితే వారి మాటలను నమ్మొదని, వారి ఫామ్ హౌజ్‌లను కాపాడుకోవడానికే డ్రామాలా డుతున్నారని సీఎం విమర్శించారు. అలాగే రైతు రుణామఫీ కాని వారు కలెక్టరేట్లోఓ దరఖాస్తు చేయాలన్నారు. రెండు లక్షలపైగా ఉన్న రుణాల్లో పై మొత్తం చెల్లిస్తే ప్రబుత్వం 2లక్షలు చెల్లిస్తుందని అన్నారు. ఇంత కచ్చితంగా చెబుతున్నా బిఆర్ఎస్, బిజెపిలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాయని అన్నారు. రైతులు వారిని నమ్ముకుంటే నట్టేట ముంచుతారని గుర్తుంచుకో వాలన్నారు. శనివారం నాడు కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..మూసీ నిర్వాసితులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. మూసీ నిర్వాసితులు అధ్కైర్యపడొద్దని.. ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. మూసీ బాధితులకు అండగా ఉ న్నట్లు మాట్లాడే వారంతా పేదలకు ఏం చేద్దామో.. వారిని ఎలా ఆదుకుందామో చెప్పాలని కోరారు. ఇళ్లు ఇద్దామా.. డబ్బులు ఇద్దామా.. ప్రభుత్వ స్థలాలు ఇద్దామా.. అని విపక్ష నేతలను సీఎం ప్రశ్నించారు. హైదరాబాద్ నగరాన్ని నీటి ప్రమాదం నుంచి కాపాడాలని.. ప్రజల మంచి కోసమే

..మిగతా 2లో

## రేవంత్ సహా మంత్రులను వదిలేది లేదు

### పరువు నష్టం దావా వేసి కోర్టుకు ఈడుస్తాం


### రైతులను మోసం చేసి ఆగం పట్టించారు

### మూసీ బాధితులకు నిద్రలేకుండా చేశారు

### కందుకు రైతు ధర్నాలో బీఆర్ఎస్ నేత కేటీఆర్

**రంగారెడ్డి, అక్టోబర్ 5 (ప్రభాత సూర్యుడు):** దిక్కుమాలిన మాటలు, రోతపుట్టించే మాటలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఆయన మంత్రివర్గాన్ని విడిచిపెట్టే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా త్వరలోనే పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని కందుకూరులో మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. దిక్కుమాలిన నోటలు, రోత పుట్టించే మాటలు మాట్లాడే ముఖ్యమంత్రిని విడిచిపెట్టం. నీ గబ్బు మాటలకు నీ మంత్రుల చెడ్డ మాటలకు

..మిగతా 2లో





## వలస కార్మికులపై

# ఇంత నిర్లక్ష్యమా?

### ప్రభుత్వాపై సుప్రీంకోర్టు ఆగ్రహం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 5 (ప్రభాత సూర్యుడు):** రేషన్ కార్డుల కోసం ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వలస కార్మికులకు కార్డుల జారీలో జాప్యం చేస్తున్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. రాష్ట్రాల తీరు ఆందోళనకరమని, ఈ విషయంలో తమకు ఇక ఓపిక నశించిందని పేర్కొంది. ఈ అంశంలో ఎలాంటి ఉదాసీనతకు చోటులేదని మరోసారి స్పష్టంగా చెబుతున్నాం. ఇక మాకు ఓపిక నశించింది. మా ఉత్తర్వులను పాటించేందుకు వీరికు చివరి అవకాశం ఇస్తున్నాం. లేదంటే వీరీ కార్యదర్శులు కోర్టుకు రావాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. ఈ వ్యవహారంపై నవంబరు 19లోగా కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. కొవిడ్ సమయంలో వలస కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని.. సర్వోన్నత న్యాయస్థానం 2020లో దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే జాతీయ ఆహార భద్రత చట్టం కింద

..మిగతా 2లో

## హైడ్రా ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం

**హైదరాబాద్, అక్టోబర్ 5 (ప్రభాత సూర్యుడు):** హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ ఏజెన్సీ(హైడ్రా)కు విస్తృత అధికారాలు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఈ మేరకు శనివారం రాజ్‌భవన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఇకపై హైడ్రా చేపట్టబోయే అన్ని కార్యకలాపాలకు చట్టబద్ధత లభించింది. ఈ చట్టాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు తెలుస్తోంది.జీహెచ్ఎంసీ చట్టంలో కొత్తగా 374(బీ) సెక్షన్‌ను చేర్చుతూ ఆర్డినెన్స్ జారీ అయింది. జలాశయాలు, రోడ్లు, పార్కులు, ఇతర ఆస్తులు కాపాడే బాధ్యత అప్పగించారు. అధికారి లేదా ఏజెన్సీకి అప్పగించే అధికారం ప్రభుత్వానికి కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ అయింది.



## తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలి



### విఐపిల కోసం అనవసర హడావిడి చేయరాదు

### ఆధ్యాత్మికత ఉట్టిపడేలా పరిసరాలు ఉండాలి

### తిరుమల పవిత్రత పెంచి..నమ్మకం కలిగించాలి

### ప్రశాంతతకు భంగం వాటిల్లకుండా చూసుకోవాలి

### భవిష్యత్ నీటి అవసరాలకు తగ్గట్లుగా ప్రణాళికలు చేయాలి

### కొండల్లో అటవీప్రాంత విస్తీరణం పెరిగేలా చేయండి

### భక్తుల ఫిర్యాదులు, అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలి

### తిరుమల అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష

**తిరుమల, అక్టోబర్ 5 (ప్రభాత సూర్యుడు):** తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలని సీఎం చంద్రబాబు టీటీడీని అదేశించారు. ప్రముఖులు వచ్చినప్పుడు హడావుడి కనిపించకూడదన్నారు. సింపుల్‌గా, ఆధ్యాత్మిక ఉట్టిపడే పరిసరాలు ఉండాలి తప్ప ఆర్భాటం, అనవసర వ్యయం వద్దని సూచించారు. తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని చంద్రబాబు హితవు

..మిగతా 2లో

## కాశ్మీర్‌లో హంగ్ అసెంబ్లీ

### నేషనల్ కాన్ఫరెన్స్ కూటమికే మెజార్టీ



**న్యూఢిల్లీ, అక్టోబర్ 5 (ప్రభాత సూర్యుడు):** జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్ పోల్ ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో ఏ ఒక్క పార్టీ లేదా కూటమికి మెజారిటీ రాదని, అయితే జమ్మూకశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కూటమి ఎక్కువ సీట్లు గెలిచే అవకాశాలున్నాయని పలు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. జమ్మూకశ్మీర్‌లో అధికారానికి 46 సీట్లు గెలుచుకోవాల్సి ఉండగా, ఏ రాజకీయ పార్టీ మెజారిటీ మార్క్‌ను చేరుకోలేదని 'పీపుల్స్ పల్స్' అంచనా వేసింది. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ 33 నుంచి 35 సీట్లు గెలుచుకుని ఏకైక పెద్ద పార్టీగా నిలవనుందని, బీజేపీకి 23 నుంచి 27 సీట్లతో రెండో పెద్ద పార్టీగా అవతరించనుందని పేర్కొంది. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ 13-15 సీట్లు, పీడీపీ 7-11 సీట్లు, ఇతరులు 4-5 సీట్లు గెలుచు కుంటారని అంచనా వేసింది. ఎగ్జిట్ పోల్ ఫలితాలు వచ్చేశాయ్.. పదేళ్ల తరువాత జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఎన్నికల్లో

..మిగతా 2లో

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



# వలస కార్మికులపై ఇంత నిర్లక్ష్యమా?

మొదటి పేజీ తరువాయి...

కోటాతో సంబంధం లేకుండా.. ఈ%-%శ్రమ్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న దాదాపు 8 కోట్ల వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని 2021లో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. అయితే, ఇప్పటివరకు కొన్ని రాష్ట్రాలు మాత్రమే ఈ ప్రక్రియను పూర్తి చేయగా.. మిగతా రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు జాప్యం చేస్తున్నాయి. దీంతో సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది.

# పేదల కోసం చర్చించడానికి సిద్ధం

మొదటి పేజీ తరువాయి...


ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. మూసీ దగ్గర ఉన్న వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరంలో ఒక్క కుటుంబమే లక్ష కోట్లు మింగిందంటూ కేసీఆర్ కుటుంబం టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు చేశారు. మూసి బాధితులు అందరిని ఆదుకోవడానికి పట్టుమని రూ. పదివేల కోట్లు కూడా కావన్నారు. పేదల కోసం పదివేల కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం వెనుకాడబోదన్నారు. ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు సచివాలయానికి రావాలని.. ప్రజలకు ఏం చేద్దామో చర్చిద్దామని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మూసీ విషంతో బతుకుతున్న నల్లగొండను ఎలా ఆదుకోవాలో చర్చిద్దామన్నారు. ఇలాగే వదిలేసి మూసీని మూసేద్దామా? అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ సబర్మతి రివర్ ఫ్రంట్ కోసం 64 వేల కుటుంబాలను తరలించారని.. కేవలం 16వేల కుటుంబాలకే పరిహారం ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటిదే హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ చేస్తే ఈటెల రాజేందర్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అకౌంట్‌లో రూ. 1,500 కోట్లు ఉన్నాయని.. అందులోంచి మూసీ బాధితులకు రూ. 500 కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. ఈ డబ్బులను మూసీ నిర్వాసితులకు పంచిపెడదా మన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్‌కు వెయ్యి ఎకరాలు ఉందని.. అందులోకి 500 ఎకరాలు దానం చేస్తే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తానని సీఎం అన్నారు. కేటీఆర్‌కు జన్వాడలో 50 ఎకరాల ఫామ్ హౌజ్ ఉందని.. అందులో 25 ఎకరాలు ఇవ్వాలన్నారు. 'ఇవన్నీ దోచుకున్నవే కదా? వీరి తాతల నుంచి వచ్చినవి కాదు కదా 2009 నుంచి వీరి ఆస్తులు ఎలా పెరుగుతూ వచ్చాయి.' అని కేటీఆర్‌ను సీఎం రేవంత్ ప్రశ్నించారు. రేస్ కోర్సు బయటకు తరలిద్దామని.. అంబర్‌పేటలో ఉన్న పోలీస్ అకాడవిరీని బయటకు తరలిద్దామన్న సీఎం.. అందులో పేదలకు ఇళ్లు కట్టిద్దామని చెప్పారు. పేదలకు న్యాయం చేయడానికి ఒక కమిటీని వేస్తామని.. అందులో ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్



రావు, పొన్నం ప్రభాకర్‌ను సభ్యులుగా నియమిస్తామన్నారు. పేదల బాధ తనకు తెలుసునని.. ఏ పని చేసినా అడ్డుపడొద్దని రేవంత్ విజ్ఞప్తి చేశారు. కేటీఆర్ దీక్షపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. రెండు లక్షల వరకు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేశామని సీఎం పునరుద్ఘాటించారు. రెండు లక్షలపైన రుణం ఉన్న వారికి.. పైన డబ్బులు కడితే మిగతావి ఇస్తామని చెప్పామన్నారు. రుణమాఫీ జరగలేదని కేటీఆర్ దీక్ష చేపట్టారని విమర్శించారు. రెండు లక్షల పైనున్న వాళ్లకు మాత్రమే రుణమాఫీ జరగలేదని సీఎం వివరించారు. రైతులు ఎవరూ వీరిని నమ్మొద్దని హితవు చెప్పారు రేవంత్. ఏమైనా సమస్యలుంటే కలెక్టర్‌ను కలిసి అడగాలని.. సమస్యను పరిష్కరిస్తారన్నారు. సోషల్ విరీడియాతో అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ నాయకులు కలలు కంటున్నారని.. చిల్లర పనులు చేస్తే చర్లపల్లి జ్కెలుకు వెళతారని చురకలంటించారు సీఎం. ఇదే సమయంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు మంత్రి పదవిపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో వెంకట స్వామి కుటుంబం పాత్ర ఖచ్చితంగా ఉంటుందన్నారు. అంతేకాదు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ మరుగున పడొద్దని కాకా ఆలోచించారన్నారు. సోనియాగాంధీ, ప్రణబ్ ముఖర్జీని ఒప్పించి టీఆర్ఎస్‌తో పొత్తు కుదిర్చారన్నారు. టీఆర్ఎస్‌కు 42 ఎమ్మెల్యే, 5 ఎంపీ సీట్లు ఇప్పించడానికి ప్రధాన కారణం కాకా నే అని అన్నారు. కాకా వల్లనే ఆనాడు బీఆర్ఎస్(టీఆర్ఎస్) బలపడిరదన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత అసూయతో కాకాను వదిలేశారని సీఎం విమర్శించారు. మల్లిఖార్జున ఖర్గే సూచనతో వివేక్ వెంకటస్వామిని తిరిగి కాంగ్రెస్‌లోకి తీసుకువచ్చానని రేవంత్ రెడ్డి చెప్పారు. వెంకటస్వామి సూచన మేరకే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టారని.. తుమ్మిడి హట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును నిర్మిస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ నిర్మించిన కాళేవ్వరం ప్రాజెక్టు మన కళ్లముందే కట్టడం, కూలిపోవడం కూడా జరిగిందని సీఎం విమర్శించారు.

# రేవంత్ సహా మంత్రులను వదిలేది లేదు

మొదటి పేజీ తరువాయి...



సమాధానం చెబుతాం.ఇక నుంచి వదిలిపెట్టం. నాపై ఆరోపణలు చేసిన మంత్రిపై ఆల్రెడీ పరువు నష్టం దావా వేశాను. ముఖ్యమంత్రి విరీద కూడా తొందర్లనే వేస్తా.. అడ్డగోలుగా మాట్లాడిన మంత్రిగారిని విడిపెట్టను.. క్షమాపణ చెప్పేదాకా వదిలిపెట్టను. అటు క్రిమినల్, ఇటు సివిల్ డిఫమేషన్ రెండు సూట్లు వేస్తాను.. వదిలిపెట్టే ప్రసక్తే లేదు. తప్పే చేయనప్పుడు ఎవని అయ్యకు కూడా భయపడం. ఏం చేసుకుంటవో చేస్కో అని మోదీకే చెప్పినం. ఈ చిట్టి నాయుడు ఎంత మనకు.. అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం అయిండు. ఇక ఆగుతలేడు. పెద్దోని అయిపోయానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు అని కేటీఆర్ మండిపడ్డారు. సబితక్క ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్‌లు ఉన్నాయట. మరి అవి ఎక్కడున్నాయో చెబితే మేమే కూలగొడుతాం. సబితక్క బిడ్డకు కూడా ఉందట. అది కూడా చూపిస్తే కూలగొడుతాం. మాట్లాడితే కూలగొడుతా అంటున్నావ్.. అది నీ ఇష్టం. రేవంత్ రెడ్డి నీ కళ్లు చల్లబడుతాయి అనుకుంటే.. మావి కూలగొట్టి అక్కడికి ఆపేయ్. పేదవాళ్లవి మాత్రం కూలగొట్టకు.. వారి ఇండ్లను ముట్టుకోవడం బంద్ చేయ్. ఇవాళ రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే బాధ అనిపిస్తుంది. ఒక దిక్కేమో రైతు గోస.. హైదరాబాద్ పోతే మూసీ బాధితుల రోదన. మూసీ పరివాహక ప్రాంతంలో 50 ఏండ్ల నుంచి ఇల్లు కట్టుకుంటే ఆక్రమణదారులు, కబ్జాదారులు అంటున్నాడు రేవంత్ రెడ్డి. విరీ కాంగ్రెస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్లు చేసే.. ఇన్ని రోజులు పైసలు దొబ్బితింటివి. ఇప్పుడేమో కబ్జాకోరులు అని మాట్లాడుతున్నావు. నీకు చిత్తశుద్ధి ఉంటే.. కొడంగల్‌లోని రెడ్డి కుంటలో నీ సొంత ఇల్లు ఉంది.. దమ్ముంటే దాన్ని కూలగొట్టి.. పేదోళ్ల వద్దకు రా అని సవాల్ చేస్తున్నా. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న విరీ అన్న తిరుపతి రెడ్డి ఇల్లు కూలగొట్టు. అప్పటికీ కడుపు మంట చల్లారకంటే మావి కూలగొట్టు.. కానీ పేదల ఇండ్ల వద్దకు రావొద్దని కేటీఆర్ చెప్పారు. నీకు పైసలు, కమిషన్లు కావాలి. రాహుల్ గాంధీకి పంపాలి.. కుర్చీ కాపాడుకోవాలి. నీ బాధ అర్థమవుతుంది. నీకు అంత పైసల పిచ్చి ఉంటే.. నాలుగు కోట్ల మందిమి చందాలు వేసుకునే నీ ముఖాన కొడుతాం. కానీ పేదల ఇండ్లు కూలగొట్టకు.. చందా పైసలను తీసుకెళ్లి ఢిల్లీకి కప్పం కట్టి.. ముఖ్యమంత్రి పదవి కాపాడుకో అని కేటీఆర్ సూచించారు. ఇకపోతే మూసీ గబ్బంతా ముఖ్యమంత్రి, మంత్రుల నోట్లోనే ఉందని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిలా పని చేయడం లేదు.. రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా వ్యవహరిస్తున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ ప్రభుత్వం ఈ పది నెలల్లో కొత్తగా సాధించింది ఏం లేదు.. కానీ రెండు జరుగుతున్నాయి. మూసీ సుందరీకరణ కోసం లక్షా 50 వేల కోట్లు ఖర్చు పెడుతా అంటుండు. రైతుబంధు, ఆసరా పెన్షన్లు, రుణమాఫీకి పైసల్లేవట. కానీ లక్షా 50 వేల కోట్లు మూసీలో పోస్తాడట. ఎందుకో తెలుసా..? రైతుబంధు, పెన్షన్లు, తులం బంగారం ఇస్తే విరీరు కమిషన్ ఇవ్వరు. కానీ అదే మూసీలో 30 వేల కోట్లు దొబ్బి ఢిల్లీకి మూటలు పంపాలి. అందుకు మూసీ పథకం పెట్టిండు. కేసీఆర్ కాళేశ్వరం కట్టిండు, పాలమూరు 90 శాతం కట్టిండు. నీళ్లు ఇచ్చేందుకు కట్టిండు. మరి మూసీతో ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇస్తావు?? సమాధనం ఉందా..? అంటే లేదు. కమిషన్లు దొబ్బేందుకు ఎ÷%-%లాన్ చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. ఆయనకు కమిషన్ల పిచ్చి పట్టింది. పేదవాళ్లకు సంక్షేమ పథకాలు అమలు చేస్తే పైసలు రావు.. కాబట్టి మూసీ పేరు విరీద బ్యూటిఫికేషన్ కాకుండా లూటిఫికేషన్ చేస్తే కాంగ్రెసోళ్లకు డబ్బులు పంపి.. కుర్చీని కాపాడుకునేందుకు రేవంత్ రెడ్డి యత్నిస్తున్నాడని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో 14 వేల ఎకరాలు ఫార్మా సిటీకి సేకరించాం. ఇదే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోదండ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, రేవంత్ రెడ్డి ఊరురు తిరిగి చెప్పిండ్రు.. బస్సు యాత్రలు పెట్టి చెప్పిండ్రు.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫార్మా సిటీ రద్దు చేసి తిరిగి రైతులకు భూములు ఇస్తామన్నారు. కానీ మాట మార్చారు. ఫార్మా సిటీ పేరు మార్చి ఫోర్త్ సిటీ అని పెట్టిండు. ఇంకోటి ఫ్యూచర్ సిటీ అట. ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగంలో రాష్ట్ర ప్రభుత్వమే పనులు చేస్తదట. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నియోజకవర్గంలో కమిషన్లు, కాంట్రాక్టుల కోసం అల్కెన్‌మెంట్ మార్చి తమ భూములను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా పని చేస్తున్నాడు.. ముఖ్యమంత్రిలా పని చేయడం లేదు.. మాట్లాడితే మూసీ, హైడ్రా అంటున్నాడు. చేయాల్సింది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ గబ్బంతా ముఖ్యమంత్రి, మంత్రుల నోట్లనే ఉంది. వాళ్ల నెత్తుల నిండా గబ్బు ఉన్నదని కేటీఆర్ విమర్శించారు.

## సచివాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

హైదరాబాద్, అక్టోబర్ 5 (ప్రభాత సూర్యుడు): డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను శనివారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనుసూయ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ ఉత్సవాల లో సచివాలయంలోని ఉన్నతాధికారుల నుండి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులు అంతా ఒక చోట చేరి ఆటపాటలతో సంబరాలు చేశారు. దాండియా, బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ ఉత్సవాలలో సచివాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగుల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలి

మొదటి పేజీ తరువాయి...

పలికారు. తిరమలలోని పద్మావతి అతిథి గృహంలో టీటీడీ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, టీటీడీ ఈవో శ్యామల రావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి సహా ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్షలో టీటీడీ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సూచనలు చేశారు. కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించకూడదని గట్టిగా చెప్పారు. ప్రశాతంతకు ఎక్కడా భంగం కలగకూడదన్న చంద్రబాబు.. ఏ విషయంలో కూడా రాజీ పడొద్దని ఆదేశించారు. ఈ మధ్య కాలంలో జరిగిన రాజకీయ హడావుడిని దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు ఈ సూచన చేసినట్టు కనిపిస్తోంది. భవిష్యత్ నీటి అవసరాలకు తగ్గట్లు నీటి లభ్యత ఉండేలా చూసుకోవా లని తిరుమల తిరుపతి దేవస్థాన అధికారులను అప్రమత్తం చేశారు చంద్రబాబు. ముందస్తు ప్రణాళికకు సిద్ధం చేయాలన్నారు. అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతంపైగా పెంచాలని అధికారులకు సూచించారు అటవీ సంరక్షణతోపాటు అడవుల విస్తరణ కోసం వచ్చే 5 ఏళ్లకు ప్రణాళికకు రూపొందించాలని అన్నారు. బయోడైవర్సిటీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. టీటీడీ సేవలపై భక్తుల నుంచి స్పందన తీసుకునే విధానంపై సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. వచ్చిన ప్రతి భక్తుడు తమ అనుభవాలపై అభిప్రాయాలు చెప్పే అవకాశం కల్పించాలన్నారు. భక్తుల సూచనలు, సలహాల ఆధారంగా సేవలపై టీటీడీ పనిచేయాలని అప్‌డేట్ చేస్తూ ఉండాలని సూచించారు. ఒక్క టీటీడీలోనే కాకుండా అన్ని దేవాలయాల్లో భక్తుల అభిప్రాయాలు తీసుకునే విధానం తీసుకురావాలని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డిని ఆదేశించారు. లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం నాణ్యత పెరిగిందని భక్తులు చెబుతున్నారన్న చంద్రబాబు...ఎల్లప్పుడూఇది కొనసాగాలని ఆదేశించారు. మరింత మెరుగుపడేలా చూడాలన్నారు. ప్రసాదాల తయారీలో వాడే పదార్థాల నాణ్యత బాగుండేలా చూడాలన్నారు. అత్యుత్తమ పదార్థాలు మాత్రమే వాడాలని సూచించారు. టీటీడీ సిబ్బంది భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలన్న సీఎం... దేశ విదేశాల నుంచి వచ్చేవారు హ్యాపీగా వెళ్లేలా చూడాలన్నారు. దురుసు ప్రవర్తన అనేది ఎక్కడా ఉండకూడదని హెచ్చరించారు. భక్తులు సంతృప్తితో, అనుభూతితో కొండ నుంచి తిరిగి వెళ్లాలని హితవు పలికారు. తిరుమల పేరు తలిస్తే ఏడుకొండల వాడి వైభవం, ఆధ్యాత్మిక మాత్రమే చర్చకు రావాలన్నారు. స్విమ్స్ సేవలు కూడా మెరుగుపరచాలన్నారు.ఇదొక ప్రత్యేకమైన క్షేత్రమని... తిరుమల పవిత్రత కాపాడడం, ఆధ్యాత్మిక విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరిం చాలన్నారు. ఈ సమీక్ష అనంతరం తిరుమలలో వకుళమాత సెంట్రలైజ్డ్ కిచెన్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం అక్కడ కూడా అధికారులకు పలు సూచనలు చేశారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, తిరుమల వెంకటేశ్వర స్వామికి పూర్వ వైభవం తీసుకొస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్టీఆర్ హయాంలో తిరుమలలో అన్నదానం ప్రారంభమైందని గుర్తుచేశారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా నిత్యం మూడు లక్షల మందికి అన్నదానం చేస్తున్నామని వివరించారు. తిరుమల గిరుల్లో గోవింద నామాలే వినిపించాలని అధికారులకు స్పష్టం చేశారు. తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా పనిచేయాలని అధికారులకు కీలక సూచనలు చేశారు. తిరుమల కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించకూడదని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతిలో ప్రశాతంతకు భంగం కలగకూడదు తేల్చి చెప్పారు. భక్తుల మనోభావాలకు సంబంధించి ఏ విషయంలోనూ రాజీ పడొద్దని కుండబద్దలు కొట్టారు. తిరుమలలో అందిస్తోన్న సేవలపై భక్తుల నుంచి స్పందన గురించి అధికారులను సీఎం చంద్రబాబు అడిగారు. తిరుమల వచ్చిన ప్రతి భక్తుడి అనుభవాల గురించి అభిప్రాయం చెప్పే అవకాశం కల్పించాలని సూచించారు. భక్తుల సలహాలు, సూచనలతో మరింత మెరుగ్గా సేవలు అందించొచ్చని పేర్కొన్నారు. ఒక్క తిరుమలలోనే కాక మిగతా ఆలయాల్లో కూడా భక్తుల అభిప్రాయం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డికి సూచించారు. తిరుమల లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం నాణ్యత పెరిగిందని భక్తులు అంటున్నారు. ఇది ఇలానే కొనసాగాలి, సేవలు మరింత మెరుగుపడాలని సీఎం చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. ప్రసాదాల తయారీలో వాడే పదార్థాల నాణ్యత బాగుండేలా చూడాలని కోరారు. ఉత్తమ పదార్థాలు మాత్రమే వాడాలని స్పష్టం చేశారు. భవిష్యత్ అవసరాలకు తగినట్టు నీటి లభ్యత ఉండేలా చూసుకోవాలి. నీటి కోసం ముందస్తు ప్రణాళిక చాలా అవసరం. అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతంపైగా పెంచాలి. అటవీ సంరక్షణతో పాటు అడవుల విస్తరణ కోసం వచ్చే ఐదేళ్లకు ప్రణాళికతో పనిచేయాలి. బయోడైవర్సిటీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యల ఏంటని అధికారులను సీఎం చంద్రబాబు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# కాశ్మీర్‌లో హంగ్ అసెంబ్లీ



మొదటి పేజీ తరువాయి...

ఏ పార్టీ విజయ సాధిస్తుందనే అంచనాలను ప్రకటించేశాయ్.. ప్రజలు ఏ పార్టీకి జై కొట్టారు.. ఏ పార్టీ అత్యధిక సీట్లు సాధించనుంది.. ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది.. వంటి పూర్తి వివరాలను ఎగ్జిట్ పోల్ రిజల్ట్స్ రిపోర్ట్‌లో పీపుల్స్ పల్స్ సర్వే ప్రకటించేసింది. ఈ సంస్థ జమ్మూ కశ్మీర్, హర్యానాలో సర్వే నిర్వహించింది. హర్యానాలో కాంగ్రెస్‌దే గెలుపు అని అంచనా వేసింది. అలాగే జమ్మూ కశ్మీర్‌లోనూ నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమిదే హవా అని తేల్చింది. జమ్మూ కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దు, రాష్ట్ర హోదా తొలగింపు తరువాత తొలిసారిగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు కావడంతో దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఈ ఎన్నికలపై ఆసక్తి నెలకొంది. మూడు విడతలలో ముగిసిన ఈ ఎన్నికల ఫలితాలు అక్టోబర్ 8వ తేదీన వెలువడనున్నాయి. పీపుల్స్ పల్స్ సర్వే అంచనాల ప్రకారం.. జమ్మూ కశ్మీర్ ఎన్నికల్లో ఏ పార్టీ కూడా సొంతంగా మ్యాజిక్ ఫిగర్ 46 స్థానాలు పొందే అవకాశాలు లేవు. అయితే కలిసి పోటీ చేసిన నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ పార్టీలకు వచ్చే సీట్లతో ఆ కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో జేకేఎన్సీ-కాంగ్రెస్ కూటమి 46-50 స్థానాలు, బీజేపీ 23-27 స్థానాలు, జేకేపీడీపీ 7-11 స్థానాలు, ఏఐపీ 0-1, ఇతరులు 4-5 స్థానాలు గెలిచే అవకాశాలున్నట్లు సర్వేలో తేలింది. జేకేఎన్సీ-కాంగ్రెస్ కూటమిలో జేకేఎన్ఎస్ 33-35, కాంగ్రెస్ 13-15 స్థానాలు గెలవవచ్చు అని అభిప్రాయపడింది. జేకేఎన్సీ 29 శాతం, కాంగ్రెస్ 14 శాతం, బీజేపీ 24 శాతం, జేకేపీడీపీ 16 శాతం, ఏఐపీ 5 శాతం, ఇతరులు 12 శాతం ఓట్లు పొందవచ్చని సర్వేలో తేలింది. కలిసి పోటీ చేసిన జేకేఎన్సీ-కాంగ్రెస్ కూటమికి 43 శాతం ఓట్లు వచ్చే అవకాశాలున్నాయి. ఈ సర్వే ఫలితాల్లో మూడు శాతం ప్లస్ ఆర్ మైనస్ మార్జిన్ ఉండే అవకాశాలున్నాయి. జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రిగా ఎవరికి ప్రాధాన్యతిస్తారని సర్వేలో కోరగా జేకేఎన్సీ నేత, మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు సుమారు 28 శాతం మంది మద్దతిచ్చారు. ఆయన అనుభవం రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుందనే అభిప్రాయాన్ని ఓటర్లు వెలిబుచ్చారు. ఒమర్ అబ్దుల్లా తండ్రి, రాష్ట్ర సీనియర్ నేత, మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లాకు సుమారు 2 శాతం మందే మద్దతిచ్చారు. జేకేపీడీపీ అధినేత, మాజీ సీఎం మెహబూబా ముఫ్తీకి, ఏఐపీ అధినేత లోక్‌సభ సభ్యులు రషీద్‌కు చెరో 8 శాతం మద్దతు సర్వేలో కనిపించింది. కాంగ్రెస్-జేకేఎన్సీ మధ్య పొత్తు ఈ ఎన్నికల్లో కీలకంగా పనిచేసింది. దాదాపు 46 శాతం మంది కాంగ్రెస్-జేకేఎన్సి కూటమి తమ ప్రయోజనాలకు ఉత్తమంగా ఉపయోగపడుతుందని విశ్వసించారు. జమ్మూకాశ్మీర్‌లో జేకేఎన్సీ పార్టీకి 30-35 సీట్లు వస్తాయి. కాంగ్రెస్ పార్టీకి 15 సీట్లు వచ్చే అవకాశం ఉంది. ఇక పీడీపీకి కాంగ్రెస్ కన్నా ఎక్కువ శాతం ఓట్లు వచ్చి.. సీట్ల సంఖ్య మాత్రం తక్కువగా ఉంటుందని పీపుల్స్ పల్స్ సర్వే పేర్కొంది. త ఎన్నికల్లో పీడీపీ-బీజేపీ కలిసి జమ్మూ కశ్మీర్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. 2019లో ఆర్టికల్ 370 రద్దు చేసింది బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం. ఆర్టికల్ 370 ఎత్తివేయడంపై కశ్మీర్ వాసులు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. దీనికి తోడు నిరుద్యోగ సమస్య, మౌలిక వసతుల లేమి, అధిక ధరలు, రాష్ట్ర హోదా లేకుండా న్యాయం జరగదని అక్కడి ప్రజలు విశ్వసిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం జమ్మూ కశ్మీర్‌కు అనేక హామీలు ఇచ్చింది. రాష్ట్ర హోదా కూడా ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ, ఆ హామీని ఆలస్యం చేసింది. దీంతో బీజేపీపై అక్కడి ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. దైనిక్ భాస్కర్ ఎగ్జిట్ పోల్స్ ప్రకారం, బీజేపీ 20 నుంచి 25 సీట్లు, కాంగ్రెస్-ఎన్‌సీ కూటమి 35 నుంచి 40 సీట్లు, పీడీపీ 4 నుంచి 7 సీట్లు, ఇతరులు 12 నుంచి 16 సీట్లు గెలుచుకుంటారు. కాగా, జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్నికల అనంతరం బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తి లేదని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా శనివారంనాడు స్పష్టం చేశారు. జమ్మూకశ్మీర్‌లో తమకు వచ్చే ఓట్లు బీజేపీకి వ్యతిరేకంగా వచ్చే ఓట్లని చెప్పారు. ముస్లింలను పెట్టిన కష్టాలు, దుకాణాలు, ఇళ్లు, మసీదులు, పాఠశాలలపై బుల్డోజర్ చర్యలకు పాల్పడిన బీజేపీతో చేతులు కలుపుతామని అనుకుంటున్నారా? అని ఫరూక్ అబ్దుల్లా ప్రశ్నించారు. బీజేపీకి జమ్మూకశ్మీర్ ప్రజలు ఓటు వేశారని తాను అనుకోవడం లేదన్నారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



## చేతిబోరుని రిపేరు చేయించిన ఏ.యమ్.సి చైర్మన్ బాగం నిరజాదేవి

### స్పందించి రిపేర్ చేయించిన గ్రామ పంచాయతీ ఈఓ నాగేశ్వరావు

**కల్లూరు -ప్రభాత సూర్యుడు** కల్లూరు పట్టణం స్థానిక గౌడన్నల వీధి నందు 15 కుటుంబాలు వాడుకొనే చేతి బోరు రిపేరుకు వచ్చి నిరుపయోగంగా ఉన్న విషయాన్ని స్థానిక యువ నాయకులు బొడ్డు తిరుపతిరావు గౌడ్ కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజాదేవి దృష్టికి తీసుకెళ్లగా. ఆమె గ్రామ పంచాయితీ ఈ.ఓ నాగేశ్వరావుని బోరు ను మరమ్మత్తులు నిర్వహించి నీళ్ళను స్థానికులు వాడుకునేల చేయవలసిందిగా కొరటం జరిగింది. ఈ.ఓ నాగేశ్వరావు పంచాయితీ సిబ్బంది ని మరియు మెకానిక్ సిబ్బంది ని పంపి స్థానిక యువకుల సహకారంతో బోరును బాగుచేసి వాడుకలోకి తీసుకురావటం జరిగింది.

# మొక్కప్రాణం పోతే నా ప్రాణం పోయినట్టే

## వనజీవి రామయ్య



**పెనుబల్లి - ప్రభాత సూర్యుడు:** పెనుబల్లి మండల ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో శనివారం నిర్వహించిన వృక్షో రక్షతి రక్షితః కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనజీవి రామయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు మన సంస్కృతి ప్రకృతితో మమేకమైనదని, మన పూజా విధానాలను పరిశీలిస్తే లేక పురాణా లను పట్టించితే ప్రకృతికి మనకు మధ్య గల అవినాభావ సంబంధాన్ని తేటతెల్లం చేస్తుంది. మొక్కలు నాటడం వల్ల అవి వృక్షాలుగా మారి మానవాళి వదిలిన కార్బన్డయాక్సైడ్ ను పీల్చుకొని, మనకు ఆక్సిజన్ ను వృక్షాలు అందిస్తాయి. అంతేకాక మనకు ఎన్నో విధాలుగా ఉపయోగపడతాయి అంటే చెట్లు మనకు నీడని ఇస్తాయి. అలాగే పండ్లు, పూలు, వేర్లు, ఆకులు ఇలా చెట్టు యొక్క అన్ని భాగాలు కూడా మనకు ఉపయోగపడతాయి. అంతేకాకుండా ప్రకృతిలో లభించే ప్రతి మొక్క మనకు ఆరోగ్యాన్ని చేకూరుస్తుంది. చెట్ల పెంపకంతో ప్రకృతి రక్షణకు ప్రతి ఒక్కరూ పూనుకోవాలని అన్నారు. ప్రస్తుతం పర్యావరణం అతలాకుతలం అవుతుంది. అడవులు అత్యధికంగా ఉన్న మన దేశంలోనే అడవులను నరికి వేస్తున్నారు. దీంతో అడవులు తరిగిపోతున్నాయి. అభివృద్ధి పేరిట ప్రాణాధారమైన పచ్చటి వృక్షాలను కొట్టేస్తే, వర్షపు నీరు భూమికి చేరదు. తత్ఫలితంగా త్రాగునీరు, జీవితాధారమైన తిండి, పీల్చుటకు స్వచ్ఛమైన గాలి కరువై భూమిపై ఉన్న జీవులన్నీ అంతరించిపోతాయి. ఇటువంటి అఘాయిత్యాల వలన భూమిపై ఉష్ణోగ్రత పెరిగిపోయి మరికొద్ది సంవత్సరాలలో పృధ్వి ఉనికికే ప్రమాదం సంభవించనున్నది అని శాస్త్రవేత్తలు పదేపదే హెచ్చరిస్తున్నారు. కాబట్టి వృక్ష సంపద పరిరక్షణే ధ్యేయంగా భూలోకంలోని మానవులందరూ తలా ఒక మొక్కని నాటి, రోజు ఆ మొక్కకి నీరు పోసి దానిని ప్రాణ సమానంగా పరిరక్షించడమే ప్రధాన కర్తవ్యం భావించాలి. అప్పుడే భూమి తిరిగి నందనవనంగా మారగలదు. అంతేకాకుండా మొక్క ప్రాణం పోతే నా ప్రాణం పోయినట్టే అని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు వన్యప్రాణి సంరక్షణ అంశం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అటవీ సంరక్షణ అధికారులు, కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్ డి. యూసుఫ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రత్నాకర్, ప్రవీణ్, తిరుమలయ్య, కాసరావు, భాస్కర్ రావు, శేషగిరిరావు, నాగేశ్వరరావు, దుర్గ, విద్యార్థి,విద్యార్థినీ లు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాకా కృషి మరువలేనిది



## మున్సిపల్ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు

**అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు:** పేదల, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషిచేసిన గొప్ప నాయకుడు కాకా అని పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ కేంద్ర మంత్రివర్యులు గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతిని పురస్కరించుకొని పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ పండుగల జయశ్రీ రాజు అధ్యక్షతన కాకా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాకా సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ చెవుల హరిశంకర్, నాయకులు వడ్డేపల్లి విజేందర్ రెడ్డి మరియు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గౌరెల్లి గ్రామ శ్రీ స్వయంభు స్వర్ణగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

## చైర్మన్‌గా నెల్లూరి రాజు.. వైస్ చైర్మన్‌గా చెంచల శ్రీనివాస్

**అబ్దుల్లాపూర్‌మెట్- ప్రభాత సూర్యుడు:** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం గౌరెల్లి గ్రామంలోని శ్రీ స్వయంభు స్వర్ణ గిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. ఆరుగురు సభ్యులతో కూడిన నూతన కమిటీలో చైర్మన్ గా నెల్లూరి రాజు, వైస్ చైర్మన్ గా చంచల శ్రీనివాస్, డైరెక్టర్లుగా గ్యార దివ్య దాస్, నిరుడి రాజు, చెట్టిగారి రాజేష్, ఎక్స్ అఫీషియో సభ్యునిగా గోవర్ధనం నవీన్ కుమార్ లను నియమించారు. ఈ మేరకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. నూతనంగా ఎన్నుకోబడిన ఆలయ పాలకవర్గం అధికారుల, గ్రామ పెద్దల సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన ఆలయ కమిటీ చైర్మన్ నెల్లూరు రాజు మాట్లాడుతూ శ్రీ స్వయంభు స్వర్ణ గిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారి ప్రణీత్, నాయకులు ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# రైతుల పక్షాన నిలబడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ

## గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి సీతక్క

### మార్కెట్ కమిటీ చైర్మన్ గా చిలుక మధుసూదన్ రెడ్డి

**అబ్దుల్లాపూర్‌మెట్-ప్రభాత సూర్యుడు** కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వమని, దేశ చరిత్రలోనే ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదని మహిళా శిశు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బాట సింగారంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి సీతక్క, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణలు పాల్గొన్నారు. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా నూతనంగా ఎన్నికైన చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ గా భాస్కరా చారి లతోపాటు ఇతర పాలకవర్గ సభ్యులు ముఖ్య అతిథుల సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. రైతుల, వ్యవసాయ మార్కెట్ ఏజెంట్స్, ట్రేడర్ల మరియు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని, తన పదవీకాలం ముగిసేలోపు వ్యవసాయ మార్కెట్ కమిటీకి సొంత ప్రాంగణాన్ని నిర్మిస్తానని చిలుక మధుసూదన్ రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రి సీతక్క, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి,




ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణలు మాట్లాడుతూ.. వేలకోట్ల రూపాయల రూపాయల ఋణ మాఫి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు రోడ్ల మీద పడి ధర్నాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న బిఆర్ఎస్ నాయకులు అధికారంలో ఉన్న గత పది సంవత్సరాల కాలంలో రైతులకు ఏం చేశారని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు కబ్జా చేయడం, కోట్ల రూపాయల ఆస్తులు సంపాదించుకోవడం బిఆర్ఎస్ నాయకులకు పరిపాటిగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల కాలంలోనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి రైతుల కొండగా నిలబడిందని పేర్కొన్నారు. తెలంగాణ మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని, అది చూసి తట్టుకోలేక బిఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారాలు చేస్తుందని, ఇష్టమైన వారే ఉచిత బస్సు ప్రయాణాలు చేస్తారని, నచ్చని వారు ఉచిత బస్ సౌకర్యాన్ని వినియోగించుకోకున్న వచ్చే నష్టమేమీ లేదని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం స్వార్థ ప్రయోజనాల కోసం ప్రస్తుతం కొనసాగుతున్న వ్యవసాయ మార్కెట్ ప్రాంగణాన్ని నెలకు 70 లక్షల అద్దె చెల్లిస్తూ నడిపించిందని తెలిపారు. కోహెడలో వ్యవసాయ మార్కెట్ కు కేటాయించిన భూమిలో అత్యాధునిక హంగులతో, అన్ని రకాల సదుపాయాలతో సొంత భవనాన్ని వచ్చే రోజుల్లో నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి యెగ్గె మల్లేశం, బుగ్గవరపు దయానంద్ గుప్తా, రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ లు పండుగల జయశ్రీ రాజు, మరి నిరంజన్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ మరియు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## ఖో-ఖో పోటీలలో రాష్ట్రానికి ద్వితీయస్థానం

### జాతీయస్థాయిలో తెలంగాణ సత్తా

### రాష్ట్ర ఖో-ఖో జట్టు కోచ్ శ్రీదేవి

**సత్తుపల్లి-ప్రభాత సూర్యుడు:** జాతీయ స్థాయి సబ్ జూనియర్ ఖో-ఖో పోటీలలో తెలంగాణ జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుని సత్తా చాటారు. జారండ్ రాష్ట్రం లోని సిందేగా జిల్లాలో అల్బర్ట్ ఎక్క స్టేడియం నందు సెప్టెంబర్ నెల 28 నుండి 34వ జాతీయ సబ్ జూనియర్ ఖో-ఖో పోటీలు జరిగాయి. ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ ఖో-ఖో జట్టు అద్భుతంగా రాణించి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుని తెలంగాణ కీర్తిని జాతీయ స్థాయిలో ఇమిడింపచేశారు. సత్తుపల్లి ప్రభుత్వ బాలికల పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న చీకటి శ్రీదేవి తెలంగాణ జట్టుకు వ్యాయామ దర్శకురాలుగా, మేనేజర్ గా ముందుండి జట్టు నడిపించారు. జాతీయసాయిలో క్రీడాకారుల విజయాన్ని అభినందిస్తూ దూదిపాల యోజిత జ్ఞాపకార్థం జట్టులో ప్రతి క్రీడాకారునికి చీకటి శ్రీదేవి నగదు బహుమతి అందజేశారు. ఈ క్రమంలో చీకటి శ్రీదేవికి తెలంగాణ రాష్ట్ర ఖో-ఖో అసోషియేషన్, ఖమ్మం జిల్లా ఖో-ఖో అసోషియేషన్, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయులు, పలువురు క్రీడా ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో తెలంగాణ జట్టు ద్వితీయ స్థానం సాధించడానికి కారణమైన మన సత్తుపల్లి ముద్దుబిడ్డ చీకటి శ్రీదేవి అని కొనియాడారు.

**కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి**



కల్లూరు ప్రభుత్వం పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న లోకేష్ ఈ జట్టులో సభ్యుడుగా ఉండటం మనకు గర్వకారణమని అన్నారు. జాతీయ జట్టులో ఖమ్మం జిల్లా నుండి అత్యధికమంది క్రీడాకారులు జాతీయ జట్టుకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఖో-ఖో క్రీడాకారులకు తమ స్థాయిలో సకల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పలువురు రాజకీయ నాయకులు, క్రీడాభిమానులు చీకటి శ్రీదేవికి, జట్టు సభ్యులకు అభినందనలు తెలిపారు.



## మూసీ నిర్వాసితులను రెచ్చగొట్టడం తగదు

### బిఆర్ఎస్ నేతలపై మంత్రి సీతక్క ఫైర్

**హైదరాబాద్, అక్టోబర్ 5 (ప్రభాత సూర్యుడు):** మూసీ నిర్వాసితులను బీఆర్ఎస్ నాయకులు రెచ్చగొట్టేలా వ్యవహరిస్తోందని మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. ఇవాళ గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.. మూసీ నిర్వాసితులకు ప్రభుత్వం పక్కా ఇండ్లను కేటాయిస్తుందన్నారు. నిర్వాసితులను ఆగం చేస్తూ.. బీఆర్ఎస్ రాజకీయ ఆక్కసు డ్రామాలడుతుందన్నారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుంది. ప్రధాని మోదీ రైతులకు నల్ల చట్టాలను అమలు చేస్తే కేసీఆర్?మద్దతు పలికారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులు పట్టించుకోలేదు. కనీసం సన్నవడ్లకు బోనస్ ఇవ్వలేదు. ఏకకాలంలో రూ. లక్ష రుణమాఫీ చేయలేదు. ఇప్పుడు రైతుల పేరుతో దొంగ ధర్నాలు చేస్తున్నారు. ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా రైతుల కోసం బీఆర్ఎస్ మొసలి కన్నీరు పెడుతుంది. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్?లేదు. వేల ఫామ్?హౌస్?లకు ఫ్రీ కరెంట్?ఇచ్చిన కేసీఆర్?పేదల బాగు కోసం పట్టించుకోలేదు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంది. రాష్ట్రంలో ఎక్కడ చూసిన ఇందిరమ్మ ఇల్లు కనిపిస్తున్నాయి. సామాజిక న్యాయానికి కాంగ్రెస్? కేరాఫ్?అడ్రస్. త్వరలోనే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుంది' అని మంత్రి సీతక్క అన్నారు. గడ్డ అన్నారం మార్కెట్?కు మంచి పేరు ఉందని, నూతన పాలకవర్గం కష్టపడి పనిచేయాలని మంత్రి సీతక్క తెలిపారు. ఈ క్రమంలో ప్రజా సమస్యలపై ÷ట్?చేసిన చిలుక మధుసూదన్?రెడ్డి చైర్మన్?పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. రైతులకు మరింత ఉపయోగపడేలా ఈ మార్కెట్‌ను తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. కాంగ్రెస్ రైతు సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు రైతులు చేరుకునేలా నూతన పాలకవర్గ సభ్యులు పనిచేయాలన్నారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



# నటుడు రాజేంద్రప్రసాద్ ఇంట తీవ్ర విషాదం

హైదరాబాద్, అక్టోబర్ 5 (ప్రభాత సూర్యుడు): ప్రముఖ నటుడు రాజేంద ప్రసాద్ ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆయన కుమార్తె గాయత్రి (38) కన్నుమూశారు. నిన్న ఛాతీలో నొప్పి రావడంతో ఆమెను హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గాయత్రి తుదిశ్వాస విడిచారు. రాజేందప్రసాద్ కుమార్తె పార్థివ దేహానికి సినీ ప్రముఖులు నివాళులు అర్పించారు. చిరంజీవి, వెంకటేశ్, అల్లు అర్జున్, దర్శకుడు త్రివిక్రమ్, నాగ్అశ్విన్ తదితరులు రాజేందప్రసాద్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు.

# కంపుకొడుతున్న మూసీ రాజకీయాలు!



హైదరాబాద్, అక్టోబర్ 5 (ప్రభాత సూర్యుడు): తెలంగాణలో మూసీ రాజకీయాలు కొనసాగుతున్నాయి. మురికి కంపు కొట్టిస్తున్నాయి. చివరకు జుగుపస కలిగిస్తున్నాయి. పరస్పర విమర్శలు, బజార్ భాష వాడడం గతంలో ఎప్పుడూ లేనంతగా వినిపిస్తోంది. రాజకీయనాయకులు దిగజారి పోయారు. ముఖ్యంగా కొండా సురేఖ వ్యాఖ్యలతో చిత్రపరిశ్రమ ఎన్నడూ లేనంతంగా ఆక్రందన చెందింది. అలాగే కెటిఆర్‌పై సురేఖ చేసిన వ్యాఖ్యలు, సోషల్ మీడియా పోస్టులు గమనిస్తే రాజకీయాలు ఎంతగా దిగజారి పోయాయో అర్థం చేసుకోవచ్చు. ఇకపోతే మూసీ అభివృద్ధి పేరుతో ప్రభుత్వం చేపట్టిన పనులు విపక్షాలకు అస్త్రంగా మారింది. మూస ఈప్రాజెక్టును విపక్ష బిజెపి, బిఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రభుత్వం కూడా మిగతా ప్రాధాన్యాలను వదిలేసి కేవలం మూసీ, హైడ్రాలనే ప్రధానంగా ఎంచుకున్నది. నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టడం, ధరలపై చర్యలు తీసుకోవడం, మంచినీటి సమస్యను తీర్చం వంటి అనేకానేక సమస్యలు వేధిస్తున్నా పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ మంత్రులు కూడా తలాతోక లేకుండా మాట్లాడేస్తున్నారు. మూసీ సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన ప్రాజెక్టుపై ప్రజా వ్యతిరేకత పెరుగుతోంది. బాధితులకు అండగా బిఆర్ఎస్, బిజెపి నేతలు నిలిచారు. వారికి మద్దతుగా పోరాడుతున్నారు. బాధితులు కూడా మూసీని వదిలి వచ్చేందుకు ఇష్టపడడం లేదు. దాదాపు రెండున్నర దశాబ్దాలుగా మూసీ ఆక్రమణలకు గురవుతూనే ఉంది. ఈ ప్రాజెక్టును చేపట్టడం ఆహ్వానించదగ్గ పరిణమామే. కానీ ప్రజలకు ఆమోదయోగ్యంగా ప్రణాళిక ఉండాలి. ఈ క్రమంలో అధికార, విపక్షాల మధ్య మాటలతూటాలు పేలుతున్నాయి. విమర్శలు హద్దులు దాటుతున్నాయి. ఈ సమస్య తీవ్రం కాకముందే తాత్కాలికంగా మూసీ ప్రాజెక్టును పక్కన పెట్టి చర్చించాలని పలువురు మేధావులు సైతం సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొత్తలో నాటి కెసిఆర్ ప్రభుత్వ అవినీతిపై కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. అప్పులు, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాలు బాగా బయటకు వచ్చాయి. వీటిపైనే దృష్టి పటెట్ఇ ఉంటే బాగుండేది. ఈ రెండు విషయాలు ప్రభుత్వ ప్రాధాన్యం నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. కేవలం ఇప్పుడంతా మూసీ ప్రాజెక్ట్‌పై రాజకీయం నడుస్తోంది. ఓ రకంగా చెప్పాలంటే సీఎం రేవంతే ప్రతిపక్ష బీఆర్ఎస్,బిజెపిలకు ఆయుధాలు అందిస్తున్నారని అన్నారు. మూసీతో విపక్షాలు గట్టిగానే వినిపిస్తున్నాయి. సిఎం రేవంత్ కూడా ఏమాత్రం దూకుడు తగ్గించుకోవడానికి సిద్ధంగా లేరు. హైదరాబాద్‌లో హడలెత్తిస్తున్న హైడ్రా, మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న ఇళ్లపై బుల్డోజర్ల వంటి కార్యక్రమాలపై ఇప్పుడు సమీక్షించు కోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ నిర్ణయాలు ఎప్పుడైనా ప్రజామోదంగానే ఉండాలి. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నేతలు అందుకు కారకులైన మాజీ సీఎం కేసీఆర్‌ను, బిఆర్ఎస్ నేతలను ఇరికిస్తారని ప్రచారం జరిగింది. అయితే అలాంటిదేఈ లేదని తేలపోయింది. ప్రభుత్వ ఆర్థిక వనరులు, ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా సిఎం రేవంత రెడ్డి మాట్లాడుతున్నారు. ఇకపోతే కాంగ్రెస్ రుణమాఫీ కూడా ఎదురుదిరుగుతోంది. కాంగ్రెస్ రూ.2 లక్షల రుణమాఫీ చేసిందని ప్రభుత్వం అంటోంది. అయితే జరగలేదని విపక్షం అంటోంది. ఈ వజషయంలో విపక్షబీఆర్ఎస్‌కు కాంగ్రెస్సే ఆయుధం సమకూర్చినట్లైంది. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇబ్బడిముబ్బడిగా హామీలిచ్చిందని వాటిని అమలు చేయడం లేదని బిజెపి, బిఆర్ఎస్ నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అటు హైడ్రా, మూసీ, ఇటు రైతు రుణమాఫీ తదితర పనులతో కొంత ప్రజా వ్యతిరేకత మొదలైందని చెప్పాలి. ఇకపోతే ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ ఇచ్చిందని , కానీ రేవంత్ విషయంలో అది జరగడం లేదని అంటున్నారు. మంత్రులు ఎవరికి వారే ముఖ్యమంత్రులుగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ చేస్తున్న తప్పిదాలు బీఆర్ఎస్‌కు అందివచ్చిన అవకాశంలా మారాయి. తమది నిర్మాణాత్మక ప్రభుత్వం అయితే కాంగ్రెస్‌ది కూల్చివేతల ప్రభుత్వం అంటూ కెటిఆర్ విమర్శలు గుప్పిస్తు న్నారు. ఎన్నికల వరకు ఊపుమీదున్న బీజేపీ ప్రధాన ప్రతిపక్షంగా ఎదగలేకపోతోంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై హైకోర్టులో కేసులు వెన్నాడుతున్నాయి. మరోవైపు మూసీ కూల్చివేతలు, సర్వే నిర్వాసితుల్లో దడ పుట్టిస్తున్నది. తహసీల్దార్ల బృందం మూసీ పరీవాహక ప్రాంతాల్లో సంచరిస్తూ నిర్వాసితులను ఒప్పించే యత్నం చేస్తున్నది. ఆ బృందాలను చూస్తేనే అక్కడి జనం వణికిపోతున్నారు. విడదసీ.. తరలించు అన్నట్టుగా ఒక్కో బృందం కొన్ని కుటుంబాలను లక్ష్యంగా చేసుకుని వారిని ఖాళీ చేయించే చర్యలకు పాల్పడుతున్నది. తమంతట తాము ఖాళీ చేస్తే రూ.25 వేల పారితోషకం ఇస్తామంటూ ఆశ చూపిస్తున్నారు. కానీ చాలామంది తమ గూడును వదలడానికి అంగీకరించడంలేదు. కొంతమంది పెద్ద దిక్కులేని వాళ్లు భయంగానే అంగీకరించినట్టు చెప్తున్నారు. చాలామంది డబ్బులు పెట్టి జాగాలు కొనుక్కొని ఇండ్లు కట్టుకున్నారు. మూసీ బాధితులు మొత్తంగా రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నది. విపక్షాలు తోడు కావడంతో ఇప్పుడు పరిస్థితి చేజారి పోయే ప్రమాదం ఏర్పడింది.మూసీ సుందరీకరణను ఎవ్వరూ తప్పు పట్టడం లేదు. హైదరాబాద్ అభివృద్ధికి మూసీ సుందరీకరణ కూడా తోడవ్వాలి. అయితే అది విమర్శలకు దారితీయకుండా ప్రశంతంగా సాగితే అందరికీ మంచిది. అలాగే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కూడా ముమ్మరంగా సాగాలి. దెబ్బతిన్న రోడ్లు బాగు చేయడంలో ముందుకు రావడం లేదు.



# దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బ

## ఇప్పటికే వరుస ఎన్‌కౌంటర్లలో 171 మంది హతం
## ప్రత్యేక బలగాలతో గాలింపుతో ఉనికికి సవాల్

ఖమ్మం, అక్టోబర్ 5 (ప్రభాత సూర్యుడు): దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని ఎదురుదెబ్బ తగులుతోంది. జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్లతో భారీ మావోయిస్టులు హతమవుతున్నారు. మవోయిస్టులను ఏరివేసేందుకు పోలీసులు ప్రత్యేక వ్యూహాలను రచిస్తున్నారు. వారిని పూర్తిగా అంతమొందించేందుకు అడవుల్లో జల్లెడ పడుతున్నారు. గత కొద్ది రోజులుగా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి మావోయిస్టులను మట్టుబెడుతున్నారు. ఎన్‌కౌంటర్‌తో ఈ ఏడాది ఇప్పటివరకు దంతెవాడ, నారాయణపూర్‌తో సహా ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ ప్రాంతంలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో భద్రతా దళాలు 171 మంది మావోయిస్టులను హతమార్చాయని పోలీసు అధికారులు తెలిపారు. 2026 నాటికి ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో మావోయిస్టులను అంతమొందించేందుకు ప్రభుత్వం కొత్త వ్యూహాన్ని రూపొందించింది. దీని కింద మరో 4 సీఆర్పీఎఫ్ బెటాలియన్లను బస్తర్‌లో మోహరిస్తున్నారు. బస్తర్‌లోని వివిధ జిల్లాల్లో సుమారు 4 వేల మంది సైనికులు నక్సల్ ఫ్రంట్‌లో మోహరిస్తారు. వీటిలో జార్ఖండ్ నుంచి 3, బీహార్ నుంచి 1 బెటాలియన్‌లను పంపుతున్నారు. తాజాగా శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లో భారీగానే మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులపై భద్రతా బలగాలు శుక్రవారం భారీ ఆపరేషన్ నిర్వహించాయి. దంతెవాడ-నారాయణపూర్ జిల్లా సరిహద్దులో భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. ఎన్‌కౌంటర్‌లో ఇప్పటివరకు 40 మంది నక్సలైట్లు హతమైనట్లు సమాచారం. ఇప్పటివరకు 30 మంది మృతదేహాలను పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. దీంతో పాటు భారీ సంఖ్యలో ఆటోమేటెడ్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలోని అబుజ్మద్ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. నారాయణపూర్-దంతెవాడ సరిహద్దులోని మాద్ ప్రాంతంలో నక్సలైట్ల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నక్సలైట్లు పెద్ద ఎత్తున బీభత్సం సృష్టించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారన్న పక్కా సమాచారంతో పెద్ద ఎత్తున భద్రతా బలగాలు రంగంలోకి దిగారు. అయితే జవాన్లు రావడం చూసి నక్సలైట్లు కాల్పులు ప్రారంభించారు. సైనికులు కూడా ప్రతీకారం తీర్చుకున్నారు. భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో దాదాపు 30 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు భద్రతా బలగాలు తెలిపాయి. నిన్న ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లో 40 మంది హతమైనట్లు అంచా వేయగా, ఇంకా ఎక్కువ మందే హతమై ఉంటాయరని బలగాలు భావిస్తున్నాయి. ఎంత మంది నక్సలైట్లు హతమయ్యారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని సమాచారం. ఘటనా స్థలం చుట్టుపక్కల అన్ని ప్రాంతాల్లో విచారణ కొనసాగుతోంది. నిన్న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేతలు హతమైనట్లు సమాచారం. ఈ కాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి నంబళ్ల కేశవరావు, మిలిటరీ కమిషన్ ఇనఛార్జ్ ఆశన్న కూడా ఉన్నట్లు సమాచారం. అయితే నంబళ్ల కేశవరావు, ఆశన్న హతమయ్యారా లేక తప్పించుకున్నారా? అనేదానిపై క్లారిటీ రావాల్సి ఉంది. వీరి ఆచూకీపై పోలీసులు ఇంకా స్పందించలేదు.

# డిజిటల్ కార్డులతో బహుళ ప్రయోజనం

## రేషన్, ఆరోగ్యం, పింఛన్.. అన్నింటికీ ఒకటే కార్డు అందుబాటులోకి వస్తే పలు సమస్యలకు చెక్

హైదరాబాద్, అక్టోబర్ 5 (ప్రభాత సూర్యుడు): రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి అందించే ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పన కసరత్తు తుది దశకు చేరుకుంది. ఏకీకృత కార్డు ద్వారా సంక్షేమ కార్యక్రమాలు అందాలన్న లక్ష్యంతో చేపట్టిన కార్డు ద్వారా మేలు జరుగనుంది. రేషన్, ఆరోగ్యం, పింఛన్.. అన్నింటికీ ఒకటే కార్డు ఉండాలన్న సంకల్పంతో ప్రక్రియను చేపట్టారు. కార్డుపై కుటుంబ యజమాని ఫొటో కూడా ఉంటుంది. కుటుంబ యజమానిగా మహిళనే గుర్తించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో కార్డుపై వారి ఫొటోనే ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రజల వివరాలు నమోదు కానున్నాయి. ప్రధానంగా ఆరోగ్య, ఆర్థిక వివరాలు నమోదు చేస్తారు. నాలుగు రాష్ట్రాల్లో అధ్యయనం చేసిన అధికారులు అక్కడ అనుసరిస్తున్న విధానాలను సీఎంకు వివరించారు. వీటిలో మెరుగైన అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ రూపొందిస్తున్న డిజిటల్‌కార్డు దాదాపు ఓ కొలిక్కి వచ్చినట్లు సమాచారం.కార్డులో ఏయే అంశాలు ఉండాలి.. ముందుగా ఏ పథకాలను ఇందులో చేర్చాలన్న విషయాలపై ప్రభుత్వం ప్రాథమికంగా ఓ అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ప్రత్యేకంగా ఓ క్యూఆర్ కోడ్ ఉంటుంది. అదేవిధంగా కుటుంబం మొత్తానికి ఆధార్ తరహాలో ఓ ప్రత్యేక సంఖ్య ఉంటుంది. ఆ కుటుంబంలోని సభ్యులకు ఒక్కొక్కరికి విడివిడిగా ప్రత్యేక సంఖ్య ఇస్తారు. గత పది రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్డుల రూపకల్పనపై ఉన్నతాధికారులతో ఐదారు సమావేశాలు నిర్వహించారు. అక్కడి వాటిలో మేలైన అంశాలను తీసుకుంటూ కార్డు రూపకల్పన దాదాపు కొలిక్కి వచ్చినా కొంతమేర మార్పుచేర్పులు జరిగే అవకాశాలున్నాయి. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్టు సర్వేను ఈనెల 3న సీఎం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ కార్డులో తొలుత రేషన్, మహాలక్ష్మి పథకాల లబ్ధిదారులను అనుసంధానం చేయనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో ఇప్పటికే 89 లక్షలకుపైగా రేషన్ కార్డులున్నాయి. తొలుత ఈ కార్డులు, అందులో లబ్ధిదారుల్ని డిజిటల్ కార్డుల్లో చేరుస్తారు. కొత్తగా ఇచ్చే రేషన్ కార్డుల వివరాల్ని ఆ తర్వాత చేర్చనున్నట్లు సమాచారం. అదేవిధంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ అమలవుతోంది. వీరి వివరాల్ని కూడా డిజిటల్ కార్డులో తొలి దశలోనే అనుసంధానించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆ తర్వాత రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, పింఛన్ల పథకాలు, లబ్ధిదారుల్ని డిజిటల్ కార్డులో చేర్చే అవకాశాలున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో రేషన్‌కు ఒకటి.. ఆరోగ్యానికి మరోటి.. ఇతర పథకాలకు ఇంకోటి.. ఇలా వేర్వేరుగా కార్డులు ఉన్నాయి. ఇక నుంచి ఒకే కార్డులో లబ్ధిదారులు అర్హత కలిగిన అన్ని సంక్షేమ పథకాల వివరాలు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డును తీసుకువస్తోంది. ఒకే రాష్ట్రం.. ఒకే కార్డు(వన్ స్టేట్. వన్ డిజిటల్ కార్డ్) విధానంతో ముందుకు వెళుతోంది. పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ కన్వీనర్‌గా సీనియర్ అధికారులతో ప్రత్యేక కమిటీ వేసింది. అధికారుల బృందం సెప్టెంబరు 25 నుంచి 27 వరకు రాజస్థాన్, కర్ణాటక, హరియాణా, మహారాష్ట్రల్లో అధ్యయనం చేసి వచ్చి సీఎంకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. రేషన్ దుకాణానికి వెళ్లి అక్కడ ఫ్యామిలీ డిజిటల్ కార్డులోని క్యూఆర్ కార్డును స్కాన్ చేస్తే.. ఆ కుటుంబానికి రేషన్ కార్డు ఉందా? లేదా? ఉంటే కార్డు రకాన్ని బట్టి అందులో ఎంతమంది పేర్లు ఉన్నాయి.. వారికి ఎన్ని కిలోల బియ్యం, గోధుమలు, చక్కెర ఇవ్వాలి.. ఈ వివరాలన్ని తెలిసిపోతాయి. ఇదే కార్డుతో ఆసుపత్రికి వెళ్తే రాజీవ్ ఆర్యోగశ్రీకి అర్హులా లేదా.. తెలుస్తుంది. ఆర్టీసీలో మహిళల ఉచిత ప్రయాణానికీ ఈ కార్డు ఉపకరిస్తుంది. ఉదాహరణకు ఒక కుటుంబంలో తల్లి, ఇద్దరు కుమార్తెలు ఉంటే.. ముగ్గురు మూడు ఆధార్ కార్డులు పట్టుకుని ప్రయాణించాలి. అదే ఈ కార్డులోని క్యూర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ కుటుంబంలో ఉచిత ప్రయాణానికి అర్హులైన వారి వివరాలన్నీ వస్తాయి. అదేవిధంగా భవిష్యత్‌లో ఏదైనా పథకం కోసం దరఖాస్తు చేయాల్సి వస్తే పదేపదే ఆధార్ సమర్పించడం వంటి వ్యయప్రయాసలు ఉండవని ఓ అధికారి తెలిపారు. డిజిటల్ కార్డులోని ఆ కుటుంబసభ్యుడి, సభ్యురాలి యూనిక్ సంఖ్యను నమోదు చేస్తే సరిపోతుందన్నారు. ఇది ఓ రకంగా బహుళ ప్రయోజనకారి కానుంది.




# తెలంగాణ నుంచి ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి: ఉత్తమ్



హైదరాబాద్, అక్టోబర్ 5 (ప్రభాత సూర్యుడు): తెలంగాణ నుంచి ఫిలిప్పీన్స్‌కు త్వరలో బియ్యం ఎగుమతి చేయనున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పౌర సరఫరాల భవన్ నుంచి ఫిలిప్పీన్స్ ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి రోజేర్స్‌తో ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాణ్యత పరమైన కారణాల వల్ల గత కొన్నేళ్లుగా భారత్ నుంచి ఫిలిప్పీన్స్ బియ్యం దిగుమతి చేసుకోవడం లేదనే విషయం ప్రస్తావనకు వచ్చిందని మంత్రి అన్నారు. తెలంగాణలో ధాన్యం దిగుబడులు గణనీయంగా పెరగడంతో పాటు నాణ్యత మెరుగుపడినందున బియ్యం ఎగుమతిపై చర్చలు జరుపుతున్నట్లు చెప్పారు.



# తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

## ఆకట్టుకుంటున్న కళాబృదందాల ప్రదర్శనలు

తిరుమల అక్టోబర్ 5 (ప్రభాత సూర్యుడు): తిరుబమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. వరుసగా రెండోరోజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇకపోతే బ్రహ్మోత్సవాల్లో కళాబృందాల ఆటపాటలు వర్ణనాతీతం. మాడవీధుల్లో వారు స్వామి ఊరేగింపు ముందు చేసే విన్యాసాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. మొదటి రోజైన శుక్రవారం రాత్రి పెద్ద శేష వాహన సేవలో టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన కళా బృందాల ప్రదర్శనలు భక్తులకు ఆధ్యాత్మికానందం కలిగించాయి. వివిధ ప్రాంతాలకు చెందిన 14 కళాబృందాలలో 410 మంది కళాకారులు ప్రదర్శనలిచ్చారు. ఒరిస్సాకు చెందిన ఒడిస్సీ నృత్యం, తమిళనాడుకు చెందిన లతారవి ఆధ్వర్యంలో మయూర నృత్యం, కేరళ రాష్ట్రానికి చెందిన వీణ బృందం యక్షగానం, కర్నాటక కళా రూపమైన వీరగాశను చేతన్ బృందం అద్భుతంగా ప్రదర్శించారు. శ్రీకాకుళం నుండి శ్రీమతి దుర్గా భవానీ, తిరుమల నుండి శ్రీనివాసులు, రాజమండ్రి నుండి శ్రీసురేష్ బాబు, తిరుపతి బాలమందిర్ విద్యార్థులు కోలాటాలతో మంత్ర ముగ్ధులను చేశారు. హైదరాబాదుకు చెందిన శ్రీమతి లక్ష్మీదేవి బృందం ఒగ్గుడోలుతోను, తిరుపతికి చెందిన డాక్టర్ మురళీకృష్ణ బృందం మోహినీయట్టంతోను, కర్నాటకకు చెందిన శ్రీమతి వనీష బృందం పటకునిత కళా విన్యాసం, శ్రీ రవికుమార్ చిలిపిలి గొంబె నృత్యం, శ్రీ నాగేంద్ర బృందం కంసాలి రూపకంతో తమ అద్భుతమైన ప్రదర్శనలతో భక్తులకు నయనానందాన్ని కలిగించారు. ఇదిలావుంటే తిరుమల శ్రీవారి ఆలయంలో శుక్రవారం సాయంత్రం ధ్వజారోహణంతో సాలకట్ల బ్రహ్మోత్సవాలకు వైభవంగా నాంది పలికారు. తొలిరోజు రాత్రి శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్పస్వామి పెద్దశేష వాహనంలో నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. అంతకుముందు ఆలయంలో నిత్యపూజాదికాల అనంతరం ప్రధాన అర్చకులు వరుసగా శ్రీదేవి, భూదేవి, మలయప్ప, ఇతర దేవతలు, కంకణ భట్టాచార్యులైన గోవిందాచార్యులు, టీటీడీ ఈవో శ్యామలరావుకు కంకణ ధారణ చేశారు. మధ్యాహ్నం 3గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామిని బంగారు తిరుచ్చిలో మాడవీధుల్లో ఊరేగించారు. ధ్వజపటాన్ని కూడా ఊరేగిస్తూ బ్రహ్మోత్సవాలకు దేవతలందరికీ ఆహ్వానం పలికారు. సాయంత్రం 5.45- 6గంటల మధ్య మీనలగ్నంలో ధ్వజారోహణ నిర్వహించడంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. శ్రీవారికి సిఎం చంద్రబాబు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు.

Printed, Published and Owned by CHERUKU UPENDER, Printed at Akshaya Printers, H.No:7-83/2, Hanuman Nagar Colony, Kuntloor, Abdullapurmet Mandal, Hayath Nagar, Pin: 501505, Rangareddy District/Hyderabad City, Telangana. Editor: CHERUKU UPENDAR, Publication at HAMSA PUBLICATIONS, H.No: 7-83/2, Hanuman Nagar Colony, Kuntloor, Abdullapurmet Mandal, Hayath Nagar, Pin:501505, Rangareddy District/Hyderabad City, Telangana. E-mail:upendrabbk@gmail.com RNI: TELTEL12215